మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, డిసెంబర్ 24 : తిరుమలగిరి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలో అన్ని సమస్యలు పరిష్కరించుకొని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకోవాలని మున్సిపాలిటి పాలక వర్గాన్ని ఆయన సూచించారు. అనంతరం అన్ని వార్డుల సభ్యులతో ఆయా వార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైర్‌పర్సన్ అనసూయ, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గణపవరం విద్యార్థినులు

బి.దీపిక

కె.దాక్షాయని

కోదాడ రూరల్, డిసెంబర్24 : మండల పరిధి గణపవరం ఉన్నత పాఠశాలకు చెందిన బి.దీపిక, కె.దాక్షాయని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన్నట్లు మంగళవారం హెచ్ఎం డి.వెంకటేశ్వర్లు, పీడీ జి.రవి తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 27 నుంచి 30 వరకు జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరపున వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినులను గ్రామానికి చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని వినతి

మున్సిపల్ వైర్‌పర్సన్ అనసూయకు వినతి పత్రం అందజేస్తున్న బస్ డిపో సాధన సమితి సభ్యులు

తిరుమలగిరి, డిసెంబర్ 24 : తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ వైర్‌పర్సన్ అనసూయకు మంగళవారం బస్ డిపో సాధన సమితి సభ్యులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన సమితి అధ్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరి దిన దినాభివృద్ధి సాధిస్తున్నదని, ప్రధాన రహదారుల కేంద్రంగా ఉన్నదని తెలిపారు. వెంటనే బస్ డిపో తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

మన ఇసుక.. మన వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి : తాసీల్దార్

తిరుమలగిరి, డిసెంబర్ 24 : మండలంలోని నందాపురం ఇసుక రీచ్ నుంచి మన ఇసుక..మన వాహనం పథకానికి అనుమతి లభించిందని, మండల ప్రజలు దీని ద్వారా ఇసుకను సద్వినియోగం చేసుకోవచ్చని తాసీల్దార్ హరిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ నిర్మాణాలు, ఇతర అవసరాలకు ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్ ద్వారా ఇసుక స్లాట్ బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, డిసెంబర్ 24 : రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతాంగానికి ఈ ఏడాది వానకాలం, యాసంగికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏనుగుల వీరాంజనేయులు, కొరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, కాసాని కిశోర్, సంపత్, పిచ్చయ్య, మల్లెల వెంకన్న, భద్రయ్య, వీరయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీజాక్ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్ష వర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న గోలి హర్షవర్ధన్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 24 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ పదవికి రాజీనామా చేశానని, తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీజాక్ ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి గోలి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో మంగళవారం ఆయన ఉపాధ్యాయ సంఘాల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. తాను ముఖ్యంగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ 2025 జూన్ 12 వరకు సాధిస్తానని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. టీపీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి, టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతీలాల్‌నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అయోధ్య, కిషన్ ప్రసాద్, రమేశ్, వస్రంనాయక్, ఉపేందర్, శంకర్‌నాయక్, సైదానాయక్, జాన్ విల్సన్, సురేందర్, శ్రీనివాస్‌నాయుడు, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, వెంకటాచారి, లింగానాయక్, వెంకటయ్య, రవినాయక్, శ్రీను పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు చేస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, డిసెంబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకొచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిని ఆశ్రితరెడ్డి అన్నారు. మంగళవారం 32 మంది మహిళలు నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అనుమానం ఉన్న 12 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్‌నాయక్, వైద్య సిబ్బంది తారమ్మ, వెంకటరెడ్డి, ఆనంద్, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

HOUSE FOR SALE

House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

CHANGE OF NAME

★I, GOURA JANGAIAH, S/o. G.Lingaiah, Age: 42 years, H.No. 5-191, Panthangi (V), Choutuppal (M), Yadadrai Bhongir (D), T.S. shall henceforth be known as GOURA JANGAIAH to GOURA VIJAY KRISHNA.
NT-1603

వధువు కావలెను

ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 24 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా) చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | యాదగిరిగుట్ట : 9182777638

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

● అధికారులతో సమీక్ష

దేవరకొండలో రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 24 : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ, భూ సంబంధిత అంశాలపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని, రెవెన్యూ, భూ సంబంధ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచవద్దన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఆర్డీఓ రమణారెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ అయూబ్, సిరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

చందంపేట : మండలంలోని గాగిళ్లాపురం, హంక్యతండా, మూర్పు నూతల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. సర్వేపై ఎంపీడీఓ లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. పలువురు దరఖాస్తు దారుల ఇండ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. సెల్ సిగ్నల్ రాని కొన్ని గ్రామాల్లో ఆఫ్‌లైన్‌లో సర్వే చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి యాకూబ్, ఎంపీడీఓ లక్ష్మి, డీటీ గోపర్దన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

భాగ్యలక్ష్మి కుటుంబానికి భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ, డిసెంబర్ 24: పట్టణంలోని హనుమాన్‌పేటకు చెందిన నూతక్కి సుబ్బారావు సతీమణి భాగ్యలక్ష్మి అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం ఆమె ఇంటికి వెళ్లి భాగ్యలక్ష్మి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సుబ్బారావు, పప్పు దాదా, కృష్ణమూర్తి, రాజు, సాంబశివరావు, రాము ఉన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడటౌన్, డిసెంబర్ 24: పట్టణంలోని 32 వార్డు బంగారుగడ్డలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న వార్డు ఆఫీసర్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయ వార్డు ఆఫీసర్లు మంగళవారం సబ్ కలెక్టర్ నారయణ్ అమిత్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ బంగారిగడ్డలో సర్వే నిర్వహిస్తుండగా షేక్ ఆరిఫ్ అనే వ్యక్తి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దుర్భాషలాడాడని, మొబైల్ లాక్కొని చేయిచేసుకున్నాడని పేర్కొన్నారు. అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు తిరుమలేశ్, సైదులు, విజయ్, ఎల్లయ్య, యాదగిరి, రమేశ్, ప్రసాద్, ఎన్.సైదులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాల్వలో దూకి యువకుడి ఆత్మహత్య

నిడమనూరు, డిసెంబర్ 24 : మనస్తాపంతో యువకుడు సాగర్ ఎడమ కాల్వలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మంచికల్లు గ్రామానికి చెందిన చల్లంచర్ల శివనాగరాజు (23) కుటుంబ సభ్యులతో కలిసి అనుముల మండలం అలీనగర్ సమీపంలోని ఇటుక బట్టీలో పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నాడు. కొన్ని సంవత్సరాలుగా శివనాగరాజు మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స పొందుతున్నా వ్యాధి నయం కాక పోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం అతడి తల్లిదండ్రులు స్వరాష్ట్రానికి వెళ్లగా తాను కూడా సోదరి వద్దకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. సోమవారం ఉదయం పనికి రాకపోవడంతో శివనాగరాజుకు ఫోన్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట చేసి ఎడమ కాల్వ కట్ట మీద సెల్ ఫోన్, చెప్పులు ఉన్నట్లు తెలిపాడు. దాంతో కుటుంబ సభ్యులు కాల్వ వెంట గాలించారు. వేంపాడు వద్ద సాగర్ ఎడమ ప్రధాన కాల్వ వద్ద శివనాగరాజు మృతదేహం ఉన్నట్లు స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్ఐ గోపాల్‌రావు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీయించారు. పోస్టు మార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి వెంకటరామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బస్సు జాతాను జయప్రదం చేయాలి

చిట్యాల, డిసెంబర్ 24 : ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న బస్సు జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ కోరారు. బస్సు జాతాకు వాల్ పోస్టర్‌ను మంగళవారం చిట్యాలలో ఆవిష్కరించారు. ఈ నెల 25న బస్సు జాతా నల్లగొండకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షురాలు జయమ్మ, సైదమ్మ, సునీత, రేణుక, కవిత, విజయ, రజిత, పుష్ప, నీరజ, భాగ్య పాల్గొన్నారు.

నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేయాలి

● ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, డిసెంబర్ 24 : స్థానిక వనరులను వినియోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించేందుకు డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలు కృషి చేయాలని ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. యూనివర్సిటీ సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి జిల్లాలోని పీజీ, డీగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడం వల్ల ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థులకు అందించే విద్య విషయంలో మాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. విద్యార్థులను పరిశోధనల వైపు మళ్లించి వారిలో నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. టాస్క్ సీఈఓ శ్రీకాంత్, అధికారి ప్రదీప్‌రెడ్డి టాస్క్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, వాటి ద్వారా ఉద్యోగావకాశాలను వివరించారు. సమావేశంలో ఎంజీయూ డైరెక్టర్ ఆఫ్ ఆడిట్‌సెల్ వై.ప్రశాంతి, అలువాల రవి, సురేశ్‌రెడ్డి, జయంతి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు రెఫరీగా శ్రీనునాయక్

శ్రీనునాయక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

చందంపేట(నేరేడుగొమ్ము), డిసెంబర్ 24 : నేరేడుగొమ్ము మండలం సుద్దబాయితండాకు చెం దిన వాంకుణావత్ శ్రీనునాయక్ ఈ నెల 28న ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా–ఇండియా మధ్య జరిగి పీకేఎల్ కబడ్డీ పోటీలకు రెఫరీగా ఎంపికయ్యాడు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోని వింజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీగా పని చేస్తున్నాడు. మారుమూల తండాకు చెందిన శ్రీనునాయక్ అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు రెఫరీగా ఎంపికవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎంబీఏ విద్యార్థినికి ల్యాప్‌ట్యాప్ అందజేత

ల్యాప్‌ట్యాప్ అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్

చిట్యాల, డిసెంబర్ 24 : మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన యాకారి భావన ఉత్తరాఖండ్‌లోని ఖాసీపూర్ ఐఐఎంలో ఎంబీఏ సీటు సాధించింది. దాంతో ఏపూర్‌లోని సౌమ్య విద్యామందిర్ కరస్పాండెంట్ తాటి సోమలింగం మంగళవారం విద్యార్థిని అభినందించి ల్యాప్‌ట్యాప్ బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు : తాసీల్దార్

వెంకటాద్రిపాలెంలో ప్రభుత్వ భూమిని గుర్తించి బోర్డు ఏర్పాటు చేసిన తాసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 24 : ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ హరిబాబు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలోని 14 సర్వేనంబర్‌లో 1.08 కుంటల ప్రభుత్వ భూమిని గుర్తించిన అనంతరం ఆ ప్రాంతంలో బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమికి సంబంధించిన బోర్డులు తొలగించి ఆక్రమిస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట ఆర్ఐ రామకృష్ణ, సర్వేయర్ ఖాద్రి ఉన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, డిసెంబర్ 24: మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన గుణగంటి వెంకన్నగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మంగళవారం గ్రామానికి వెళ్లి వెంకన్నగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.6వేల ఆర్థిక సాయం అందించారు. దాంతో పాటు బీఆర్ఎస్ నాయకుడు కందిమళ్ల శ్రీనివాస్‌రెడ్డి రూ.5వేలు, జొన్నలగడ్డ సంపత్‌రెడ్డి రూ.5వేలను అందించారు. కార్యక్రమంలో బారి లింగయ్యయాదవ్, కానుగు రాములుగౌడ్, పందుల జానకిరాములుగౌడ్, సైదులుగౌడ్, మద్దె యాదగిరి, బారీ వెంకన్న, నాగయ్య, రమేశ్, నరసింహ పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

డిండి, డిసెంబర్ 24 : మండలంలోని దేవత్‌పల్లి తండాకు చెందిన రమావత్ కుమార్(27) మంగళవారం అనుమానాస్పదంగా మృతి చెందాడు. రమావత్ కుమార్ తన పొలంలో వేపచెట్టుకు ఉరి వేసుకుని మృతి చెంది ఉండగా గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అయితే అతడి మృతిపట్ల అనుమానం ఉందని, మృతుడి భార్య, మరికొంత మందితో కలిసి చంపి ఉరివేశారని మృతుడి తల్లి రమావత్ సుకిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

మర్రిగూడ, డిసెంబర్ 24 : మండలంలోని కమ్మగూడెం, మర్రిగూడ శివారులో ఉన్న రైస్‌మిల్లులపై మంగళవారం జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. మిల్లులో నిల్వ ఉంచిన 31 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మర్రిగూడ రైస్‌మిల్లులో 24 క్వింటాళ్లు, కమ్మగూడెం రైస్‌మిల్లులో 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. మిల్లు యజమానులు రవి, విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

● ఆర్టీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామావతారం

మిర్యాలగూడటౌన్, డిసెంబర్ 24: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆర్టీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పరిమి రామావతారం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీలో 30 సంవత్సరాలకు పైగా వివిధ హోదాల్లో పని చేసిన కార్మికులు, ఉద్యోగులు రిటైరైనా నేటికీ వారికి రావాల్సిన డబ్బులు చెల్లించక పోవడంతో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ.4వేల కోట్లు చెల్లించినప్పటికీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించకపోవడం యాజమాన్య నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇపుడు వారిని గాలికి వదిలేశారని ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, 2017 ఆర్‌పీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యోగులను ఏకం చేసి పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సంఘం ప్రధాన కార్యదర్శి అయితరాజు వెంకటేశ్వర్లు, నాయకులు, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు.

నేడు నేరేడుచర్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన

నేరేడుచర్ల, డిసెంబర్ 24 : రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఉదయం 11గంటలకు నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో 1.50కోట్ల రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరితా సైదిరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెద్దగట్టు జాతరకు పకడ్బందీ ప్రణాళిక

● ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

చివ్వెంల, డిసెంబర్ 24 : పెద్దగట్టు లింగమతుల జాతరను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. దురాజ్ పల్లి పెద్ద గట్టు ఆలయ ప్రాంగణాన్ని మంగళవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 16 నుంచి 5 రోజుల పాటు జరుగనున్న జాతరకు కావలసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీసు, ప్రత్యేక పోలీసులకు సూచించారు. జాతీయ రహదారుల వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జాతర పరిసరాలు, రోడ్డు మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ రవి, రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఇతర సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు

మాట్లాడుతున్న మట్టిపల్లి సైదులు

మోతె, డిసెంబర్ 24 : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. మోతె మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం వేగవంతం చేసి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని, అవి ఏ మూలకు సరిపోవని చెప్పారు. నియోజకవర్గానికి పదివేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌